పక్కాగా పారిశుధ్య పనులు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్

నగరంలో పారిశుధ్య పనులు పక్కాగా నిర్వహించాలని కమిషనర్ డాక్టర్ జె.అరుణ ఆదేశించారు. బుధవారం ఉదయం కమిషనర్ కొంగారెడ్డిపల్లి, రైల్వే పైవంతెన, గిరింపేట తదితర ప్రాంతాల్లో పర్యటించారు. వర్షాలు తగ్గుముఖం పట్టిన నేపథ్యంలో నగరంలో ఎక్కడా నీటినిల్వలు లేకుండా చూడాలన్నారు. ప్రధాన రహదారులు, కూడళ్ల వద్ద వ్యర్థాలు లేకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలన్నారు. క్లాప్ కార్యక్రమాలను పకడ్బందీగా అమలు చేయాలని, పారిశుధ్య వారోత్సవాల్లో భాగంగా షెడ్యూల్ ప్రకారం కార్యక్రమాల నిర్వహించాలని పారిశుధ్య పర్యావరణ కార్యదర్శులను ఆదేశించారు. శానిటరీ ఇన్స్పెక్టర్ చిన్నయ్య పాల్గొన్నారు.

ఆకట్టుకుంటున్న.. రంగుల చక్రాలు..

పాతటైర్లతో కళాఖండం
మొక్కలు నాటిన కమిషనర్

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్:

వృథాగా పడి ఉన్న పాత టైర్లతో తయారుచేసిన రంగు చక్రాల కళాఖండం ఆకట్టుకుంటోంది. నగర కమిషనర్ డాక్టర్ జె.అరుణ ఆలోచనలకు అనుగుణంగా నగరపాలక సంస్థ వాహనాల షెడ్డులో గత కొన్నేళ్లుగా వధాగా పడిఉన్న పాతటైర్లతో ఈ కళాఖండాన్ని తయారు చేశారు. కట్టమంచి చెరువు వివేకానంద విగ్రహం వద్ద ఏర్పాటుచేసిన ఈ రంగుల చక్రాల్లో బుధవారం ఉదయం నగర కమిషనర్ పూలమొక్కలు నాటారు. ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. పర్యావరణానికి హానికరమైన వ్యర్థాలను నిరుపయోగంగా పడేయకుండా తిరిగి వినియోగంలోకి తేవడంలో భాగంగా పాతటైర్లకు రంగులు వేసి ఒక చక్రాల గోడలా తయారు చేశామని చాలా అందంగా వచ్చిందని వివరించారు. వీటిలో పూలమొక్కలు నాటి మరింత ఆకర్షణీయంగా తయారు చేస్తామన్నారు. పర్యావరణానికి హానికరమైన వ్యర్థాలను తిరిగి వినియోగించడం ద్వారా కాలుష్యాన్ని తగ్గించడంతో పాటు పర్యావరణాన్ని పరిరక్షించవచ్చని చెప్పారు. వ్యర్థాలతో మరిన్ని ఉపయోగకర పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో డీఈ రమణ, శానిటరీ ఇన్స్పెక్టర్ చిన్నయ్య, నరసింహ, వెహికల్ షెడ్ ఇన్చార్జి కె.యోగ నరసింహులు, వెహికల్ షెడ్ సిబ్బంది పాల్గొన్నారు.

పాతటైర్లలో మొక్కలు నాటుతున్న కమిషనర్

క్షేత్రస్థాయిలో పంటనష్టం పరిశీలన

రామకుప్పంలో మధ్యాహ్న భోజనంను తనిఖీ చేస్తున్న కలెక్టర్

వీ.కోటలో పంట నష్టాన్ని జెడ్‌పి ఛైర్మన్‌తో కలిసి పరిశీలిస్తూ..

ప్రజాశక్తి -రామకుప్పం: కుప్పం నియోజకవర్గ పరిధిలోని రామకుప్పం మండలంలో జిల్లా కలెక్టర్ యం.హరి నారాయణన్, ఎంఎల్‌సి భరత్‌తో కలసి బుధవారం క్షేత్రస్థాయిలో ఆకస్మికంగా పర్యటించారు. మొదట గౌరివిమాకులపల్లెలో రైతు శ్రీనివాస్‌కు చెందిన రెండు ఎకరాల్లో దెబ్బతిన్న బంగాళా దుంప, మొక్కజొన్న పంటను పరిశీలించారు. అనంతరం కెంపసముద్రంలో మునిరెడ్డికి చెందిన రెండు ఎకరాల్లో దెబ్బతిన్న మొక్క జొన్న పంటను పరిశీలించారు. మండలంలో 2.80 హెక్టార్ల వరి, 16.80 హెక్టార్ల మొక్కజొన్న మొత్తం 16 గ్రామాలలలో 18.80 హెక్టార్లలో పంట దెబ్బతిన్నదని మండల వ్యవసాయ అధికారి కలెక్టర్‌కు వివరించారు. రామకుప్పం-2 సచివాలయపరిధిలో మొక్కజొన్న, వరిపంట అధికంగా దెబ్బతిన్నదని అగ్రికల్చరల్ అసిస్టెంట్ కలెక్టర్‌కు తెలిపారు. కలెక్టర్ మాట్లాడుతూ దెబ్బతిన్న ప్రతిసెంట్ భూమిలో నష్టపోయిన పంటను అంచనా వేయాలని, జిల్లాలో పంట నష్టం అంచనా ప్రక్రియ జరుగుతున్నదని, రైతులు ధైర్యంగా ఉండాలని ప్రభుత్వం చేయూతను అందిస్తున్నదని తెలిపారు. అనంతరం కెంపసముద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రూ.1.04 కోట్లతో జరుగుతున్న నాడు-నేడు రెండవ విడత పనులను, 8 అదనపు తరగతి గదులు, కాంపోనెంట్ క్రింద చేస్తున్న 9 పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. కొన్ని పనులను ప్రారంభించకపోవడంతో ఏఈ, ఇంజినీరింగ్ అసిస్టెంట్ల పై ఆగ్రహం వ్యక్తం చేశారు. త్వరితగతిన పనులను ప్రారంభించాలని, లింటల్ లెవెల్ వరకు ఉన్న అదనపు తరగతి గదుల నిర్మాణంలో మోల్డింగ్ పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. బైపరెడ్లపల్లి సచివాలయంను తనిఖీ చేయగా హౌస్ హోల్డ్ మ్యాపింగ్‌లో కొత్తవారిని చేర్చడం, చనిపోయిన వారిని తొలగించడం జరిగిందని సచివాలయ సిబ్బంది కలెక్టర్‌కు వివరించారు. వర్షాల కారణంగా బురదమయమైన రోడ్లను శుభ్రం చేయాలని, ప్రజలు ఎటువంటి అనారోగ్య సమస్య ఎదుర్కోకుండా వారు తీసుకోవలసిన ఆరోగ్య జాగ్రత్తలపై అవగాహన పెంచాలని వైద్యసిబ్బందికి, ఎన్యుమరేషన్ ప్రకియను పకడ్బందీగా చేయాలని అగ్రికల్చర్ అసిస్టెంట్‌ను కలెక్టర్ ఆదేశించారు. అలాగే కలెక్టర్ అంగన్వాడీ కేంద్రాలను పరిశీలించి పిల్లలకు అందిస్తున్న భోజన వివరాలను అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడీ కేంద్రానికి వచ్చే గర్భవతులు, పిల్లలకు పౌష్టికాహారాన్ని మెనూ ప్రకారం అందజేయాలని, ప్రభుత్వ ఆసుపత్రుల్లో సుఖప్రసవం చేసేలా ఆశా, అంగన్వాడీ కార్యకర్తలు తగు సూచనలు ఇవ్వాలని ఆదేశించారు. కుప్పం మునిసిపల్ ఛైర్మన్ డాక్టర్ సుదీర్, ఎంఆర్ఓ సురేష్‌బాబు, ఎంపిడిఓ రాధాకష్ణ, ఎంపిపి సుబ్రహ్మణ్యం, జెడ్పిటిసి మిథున్‌రెడ్డి, ఎంఈఓ బాష, విజయపురం బాబు, చంద్రారెడ్డి, సర్పంచులు మురళి, ఆనంద్, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

తుపాన్ బాధితులకు అండగా ప్రభుత్వం
జడ్పీ ఛైర్మన్ శ్రీనివాసులు

వి.కోట: తుపాన్ ప్రభావంతో నష్టపోయిన ప్రతి రైతుకు ప్రభుత్వం అండగా ఉంటుందని జడ్పీ ఛైర్మన్ శ్రీనివాసులు, జిల్లా కలెక్టర్ హరి నారాయణన్ తెలిపారు. మాండూస్ తుపాన్ ప్రభావంతో వ్యవసాయ, అనుబంధ పంటలు దెబ్బతిన్నాయని, నష్టపోయిన ప్రతి రైతుకు ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. బుధవారం వి.కోట మండలంలో తుపాన్ కారణంగా జరిగిన పంట నష్టాన్ని జిల్లా కలెక్టర్‌తో కలసి జడ్పీ ఛైర్మన్ పరిశీలించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ తుపాన్ కారణంగా అత్యధికంగా వర్షపాతం నమోదైందని.. దీంతో అగ్రికల్చర్, హార్టికల్చర్, సెరికల్చర్ పంటలు అధికంగా దెబ్బతిన్నాయని, నష్టపోయిన పంటను జిల్లా కలెక్టర్ తో కలసి పరిశీలించామన్నారు. నష్టపోయిన ప్రతి రైతుకు వ్యవసాయ, ఉద్యాన, సెరికల్చర్ ద్వారా ఇన్‌పుట్ సబ్సిడీ ఇచ్చేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మాండూస్ తుపాన్ కారణంగా ఈనెల 9 నుంచి 13వ తేదీవరకు జిల్లాలో వర్షాలు పడ్డాయని... రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు బాధితులకు సహాయ సహకారాలు అందిస్తున్నామని తెలిపారు. పంట దెబ్బతిన్న రైతులను ప్రభుత్వం ఆదుకుంటోందన్నారు. వీరివెంట ఎంపీపీ యువరాజ్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

కైగల్ రిజర్వాయర్‌ను పరిశీలించిన కలెక్టర్

బైరెడ్డిపల్లి: మండలంలోని కైగల్ రిజర్వాయర్‌ను బుధవారం జిల్లా కలెక్టర్ హరినారాయణన్ సాయంత్రం పరిశీలించారు. బైరెడ్డిపల్లి, వి.కోట మండలాల్లో తాగునీటి కోసం రిజర్వాయర్‌ను నిర్మించాలని గత ప్రభుత్వం నిర్ణయించింది. రిజర్వాయర్ నిర్మాణానికి రూ.23.46 కోట్లు వ్యయం చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ కుమారస్వామి, ఇరిగేషన్ ఏఈ భరత్ పాల్గొన్నారు.

విద్యుత్తును పొదుపుగా వాడుకోవాలి

అవగాహన ర్యాలీలో జెసి

విద్యుత్ పొదుపు అవగాహన ర్యాలీని ప్రారంభిస్తున్న జెసి

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: విద్యుత్తును పొదుపుగా వాడుకుంటేనే భావితరాలకు ఇబ్బందులు లేకుండా ఉంటుందని చిత్తూరు జాయింట్ కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్ అన్నారు. బుధవారం ఉదయం చిత్తూరులోని కట్టమంచి చెరువు వద్ద గల స్వామి వివేకానంద విగ్రహం వద్ద జాతీయ పొదుపు వారోత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ భావితరాలకు ఇబ్బందికర పరిస్థితులు లేకుండా విద్యుత్తును ఉపయోగించుకోవాలంటే మనం విద్యుత్తును పొదుపుగా వాడుకోవాలని, పొదుపు చాలా అవసరమని తెలిపారు. రాష్ట్రప్రభుత్వం ప్రధానంగా జిల్లాకు చెందిన పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి విద్యుత్ శాఖ మంత్రిగా అంతరాయం లేని విద్యుత్‌ను గహాలకు ఇవ్వడం జరుగుతోందన్నారు. అదేవిధంగా వ్యవసాయ సర్వీసులకు 9గంటలు నిరంతరాయంగా ఇస్తూ ఉండడం జరుగుతుందని అయినా పొదుపుగా వాడుకుంటే భావితరాలకు ముప్పులేని విద్యుత్తును అందించగలమని తెలిపారు. కార్యక్రమంలో విద్యుత్‌శాఖ ఎస్ఈ శ్రీహరి, ఉద్యోగులు పాల్గొన్నారు.

లక్ష్యం మేరకు ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయించండి

జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణాలను పరిశీలిస్తున్న నగర కమిషనర్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: నిర్దేశించిన లక్ష్యం మేరకు ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయించాలని నగర కమిషనర్ డాక్టర్ జె.అరుణ హౌసింగ్ అధికారులు, వార్డు అమినిటీ కార్యదర్శులను ఆదేశించారు. బుధవారం కమిషనర్ నగర పాలక పరిధిలోని తేనబండ జగనన్న హౌసింగ్ కాలనీలో జరుగుతున్న ఇళ్ల నిర్మాణాలను పరిశీలించారు. కాలనీలో జరుగుతున్న ఇళ్ల నిర్మాణాల పురోగతిపై హౌసింగ్ అధికారులు, వార్డు అమినిటీ కార్యదర్శులతో వార్డుల వారీగా సమీక్షించారు. కమిషనర్ మాట్లాడుతూ.. ప్రస్తుతం నిర్మాణాలు పూర్తి చేసుకున్నా, తుది దశలో ఉన్న గహాలను డిసెంబర్ 21వ తేదీ నాటికి పూర్తిస్థాయిలో సిద్ధం చేయాలని ఆదేశించారు. వారాంతపు లక్ష్యాలను పూర్తి చేయడానికి కషి చేయాలన్నారు. లబ్ధిదారులను సమన్వయం చేసుకొని, వారికి అవసరమైన సహకారాన్ని అందిస్తూ ఇళ్లనిర్మాణాలు వేగంగా పూర్తిచేయించాలన్నారు. డ్వాక్రా సంఘాల్లోని సభ్యులకు రుణాలు సకాలంలో అందించాలని ఆర్పీలను ఆదేశించారు. అనంతరం ఇళ్ల నిర్మాణాలు చేపడుతున్న పలువురు లబ్ధిదారులతో మాట్లాడారు. కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ శ్రీధర్, మెప్మా సీఎంఎం గోపి, వార్డు అమినిటీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఉత్తమ సేవాపురస్కారానికి దరఖాస్తులు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్

నేహు యువకేంద్రం ఆధ్వర్యంలో 2021-22 సంవత్సరానికి ఉమ్మడి చిత్తూరు జిల్లాస్థాయిలో ఉత్తమ సేవలందించిన యువజన, మహిళా సంఘాల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు నెహ్రూ యువ కేంద్ర జిల్లా యువజన అధికారి బి.ప్రదీప్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉత్తమ యువజన సంఘం అవార్డు కొరకు దరఖాస్తు చేయు యువజన, మహిళా సంఘాలు రిజిస్టర్ అయ్యి మూడు సంవత్సరాలు పూర్తై ఉండాలన్నారు. దరఖాస్తుతో పాటు సంఘం మూడు సంవత్సరాల ఆడిట్ వార్షిక నివేదికలతో పాటు 1 ఏప్రిల్ 2021 నుండి 31 మార్చి 2022 వరకు సంఘం ద్వారా నిర్వహించిన యువజన అభివద్ధి కార్యక్రమాల నివేదికలు ఫోటోలు పత్రిక ప్రచురణలు జతచేసి ఈనెల 26వ తేదీ లోపు నెహ్రూ యువకేంద్ర ఇంటి నెంబర్ 3-314 పగడ మాను వీధి, గిరింపేట చిత్తూరుకు పంపాలన్నారు. ఉత్తమ సంఘంగా ఎంపికైన యువజన సంఘానికి రూ.25వేలు, ప్రశంసా పత్రాన్ని ఇవ్వనున్నట్లు తెలిపారు. ఇతర వివరాలకు 08572-241317 సంప్రదించాలని తెలిపారు.

70 ఏళ్ల సుదీర్ఘ పోరాటం

- ఉద్యోగుల హక్కులకై ఉద్యమం
- ఏపీ ఎన్‌జీవో సంఘం సాధించిన జీవోలెన్నో
- జిల్లా అధ్యక్షులు రాఘవులు

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్:

ఉద్యోగుల హక్కుల కోసం 70 సంవత్సరాల క్రితం ఏర్పడిన ఏపీ ఎన్‌జీఓ అసోషియేషన్ నాటి నుంచి నేటి వరకు ఉద్యోగులహక్కుల కోసం సుదీర్ఘ పోరాటాలు నిర్వహిస్తూనే ఉంది. ప్రభుత్వాలు ఉద్యోగుల హక్కులపై ఉక్కుపాదం మోపినప్పుడలా తనదైన శైలిలో ఉద్యోగులను ఐక్యంచేసి ఉద్యమాల వైపు నడుపుతోంది. అవసరమైన సమయంలో ఉపాధ్యాయ, కార్మిక సంఘాలతో ఐక్యసంఘటనలు ఏర్పాటు చేసి ఐక్య పోరాటాల ద్వారా అనేక సమస్యలను పరిష్కరించడంతోపాటు ఉపాధ్యాయ, కార్మికులను అండగా నిలుస్తోంది.

ఏపీ ఎన్‌జీఓ సంఘానికి చిత్తూరు జిల్లా నుంచి పశు సంవర్థశాఖలో సూపరింటెండెంట్‌గా పనిచేస్తున్న రాఘవులు రెండుసార్లు జిల్లా అధ్యక్షులుగా ఎన్నికయ్యారు. జిల్లాలో ఉద్యోగులకు అందుబాటులో ఉంటూ ఏ సమస్య వచ్చినా నేనున్నాంటూ ముందు నిలబడే రాఘవులుకు జిల్లా ఎన్‌జీవో అసోషియేషన్ కార్యవర్గం, సభ్యులు, తాలూకా యూనిట్ నాయకత్వం అండగా నిలుస్తోంది. స్నేహశీలి, నిగర్వి, సౌమ్యులు రాఘవులు రెండోసారి ఏపీ ఎన్‌జీఓ అసోషియేషన్ జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన సందర్భంగా ప్రజాశక్తి ప్రత్యేక ఇంటర్వ్యూ..

వివిధ ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న ఉద్యోగుల హక్కులు, సంక్షేమం కోసం 70ఏళ్ల క్రితం ఏపీ ఎన్‌జీవో అసోషియేషన్ నాటి ఉద్యమనేతలు శ్రీరాములుచే స్థాపించబడింది. అనతి కాలంలోనే సంఘాన్ని విస్తరించడంతో సుధాకర్‌ప్రసాద్, పూర్ణచంద్రరావులు కీలకపాత్ర పోషించారు. నాటి నుండీ నేటి వరకు రాష్ట్రస్థాయి నుంచి తాలూకా స్థాయివరకు అనేక ఉద్యమాలు నిర్వహించిన చరిత్ర ఎన్‌జీవో అసోషియేషన్ సొంతం.

కరోనా సమయంలో విధులు నిర్వహిస్తూ అనేక మంది ఉద్యోగులు మృత్యువాత పడ్డారు. వారి కుటుంబాల్లోని వారికి 1005 జీవో ప్రకారం ఉద్యోగం ఇప్పించడంతో కీలకపాత్ర పోషించింది. గతేడాది పిఆర్‌సి ఉద్యమంలో కీలకపాత్ర పోషించి ఉద్యోగ,ఉపాధ్యాయ, కార్మిక సంఘాలతో ఐక్య సంఘటన ఏర్పాటు చేసి రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమం జరిగింది. ఛలో విజయవాడ కార్యక్రమంలో జిల్లా నుండీ పెద్దసంఖ్యలో ఉద్యోగ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. 2018 నుండీ పెండింగ్ పిఆర్‌సిని ప్రభుత్వం ప్రకటించాల్సి వచ్చింది. ఇక జిల్లా విషయానికి వస్తే రాష్ట్ర కమిటి పిలుపులను అన్ని తాలూకా కేంద్రాల్లో విజయవంతం చేశాం.

హెచ్‌ఆర్‌ఏ 12శాతానికి తగ్గిస్తే ఉద్యోగులు ఐక్యపోరాటం ఫలితంగా తిరిగి 20శాతానికి తెచ్చుకోవడం జరిగింది. ఈ మేరకు ప్రభుత్వం ఉత్వర్వులు రావాల్సి ఉంది. అలాగే మహిళా ఉద్యోగులకు చైల్డ్‌కేర్ సెలవులు 15 రోజులు పెంచుకోవడం జరిగింది. మహిళలకు ప్రత్యేక సెవులులు సాధిచాం.

భవిష్యత్తు కార్యచరణ విషయానికి వస్తే 2023లో బకాయి పిఆర్‌సి సాధన, డీఏ బకాయిలు, ఉద్యోగులకు జిపిఎఫ్, ఏపిజిఎల్‌లోన్లు, పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు అందాల్సిన సౌకార్యాలను సాధించుకోవాలి. ప్రభుత్వశాఖలో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ సిబ్బంది పెద్దసంఖ్యలో ఉన్నారు. వీరికి ఉద్యోగ భద్రత కల్పించాలి. వీరికి పిఆర్‌సి ప్రకారం జీతాలు చెల్లించాలి. అలాగే కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్రీకరించాల్సిన అవసముంది. ఉద్యోగ, ఉపాధ్యాయుల పాలిటశాపంగా మారిన సిపిఎస్ విధాన్ని రద్దు చేసి ఒపిఎస్‌ను పునర్ధరించాలి. భవిషత్ ఫోరాటాలు ఈ దశగా ఉంటాయి.

- రాఘవులు, ఏపి ఎన్‌జీవో అసోషియేషన్ జిల్లా అధ్యక్షులు

వైసీపీ ప్రభుత్వంలోనే మెరుగైన అభివృద్ధి: ఎమ్మెల్యే



ప్రజాశక్తి- పలమనేరు: వైసీపీ ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజలకు మెరుగైన అభివద్ధి.. సంక్షేమ పథకాలు అందుతున్నాయని పలమనేరు ఎమ్మెల్యే వెంకటేగౌడ తెలిపారు. బుధవారం మున్సిపల్ పరిధిలోని 4 వార్డు వినాయక నగర్, ఎల్బీనగర్, బలరాం క్వార్టర్స్, రంగాపురం ప్రాంతాల్లో 'గడపగడపకు మన ప్రభుత్వం' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్న లక్ష్యంతో ప్రవేశపెట్టిన గ్రామ సచివాలయ వ్యవస్థ దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించేందుకు వాలంటీర్లు తగు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజల నుంచి సచివాలయాలకు వచ్చే ప్రతి సమస్యను నిర్ణీత కాలంలో పరిష్కరించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల అమలును జీర్ణించుకోలేని ప్రతిపక్షాలు ప్రభుత్వంపై లేనిపోని ఆరోపణలు చేసి ప్రజలను మభ్య పెట్టేందుకు ప్రయత్నిస్తున్నాయని ఆరోపించారు. రాబోవు రోజుల్లో అభివద్ధి సంక్షేమ పథకాల అమలులో జిల్లాల్లో పలమనేరును నియోజకవర్గాన్ని ఆదర్శంగా నిలుపుతామని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్ పర్సన్ పవిత్ర, మురళీకష్ణ, వైస్ ఛైర్మన్లు చాన్మకమల్ బాషా, కిరణ్ కుమార్, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి మురళీకష్ణ, మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ ప్రహల్లాద, పట్టణ కన్వీనర్ ఎస్ కె ఎస్ జాఫర్, సింగిల్ విండో ఛైర్మన్ రఘు, నాలుగో వార్డ్ కౌన్సిలర్ మహమ్మద్ నియాజ్, కౌన్సిలర్లు కో ఆప్షన్ మెంబర్లు, మున్సిపాలిటీ నాయకులు, కార్యకర్తలు, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

రీసర్వేతో అక్రమాలకు అడ్డుకట్ట

రీసర్వేపై మాట్లాడుతున్న యాదమరి తహశీల్దార్ చిట్టిబాబు

ప్రజాశక్తి- కార్వేటినగరం: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన రీసర్వేతోనే ఆక్రమణలకు అడ్డుకట్ట వేయవచ్చని మండల తహసీల్దార్ అమర్‌నాథ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని కొల్లాగుంట గ్రామంలో రీ సర్వేపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ వంద సంవత్సరాల క్రితం నిర్వహించిన భూ సర్వేను, నేడు జగనన్న భూహక్కు-భూరక్ష పథకం కింద రీసర్వే చేయించుకోవాలని సూచించారు. భూములు ఆక్రమణలకు గురికాకుండా భూరీసర్వేతో అడ్డుకట్ట వేయవచ్చన్నారు. ప్రభుత్వం రైతులకు కల్పించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. ప్రతి రైతు సహకరించి వారి పరిధిలో ఉన్న భూమిని విలేజీ సర్వేయర్‌కు చూపాలని కోరారు. డిప్యూటీ తహసీల్దార్ లీలావతి, కో ఆప్షన్ మెంబర్ పట్నం ప్రభాకర్‌రెడ్డి, , మండల సర్వేయర్ సురేష్‌బాబు, వైఎస్సార్‌సీపీ నాయకుడు గాంధీ, కార్యదర్శి కేశవులు, రైతులు పాల్గొన్నారు.

యాదమరి: వైఎస్ఆర్ జగనన్న శాశ్వత భూహక్కు మరియు భూ రక్ష పథకం రీ సర్వే పారదర్శకంగా చేయాలని తహసీల్దారు చిట్టిబాబు సిబ్బందికి సూచించారు. బుధవారం తన కార్యాలయంలో వీఆర్వోలు, సర్వే సిబ్బందితో రీసర్వేపై సమీక్ష సమావేశం నిర్వహించారు. సర్వేలో రైతులను భాగస్వామ్యం చేయాలని.. వారి సమక్షంలోనే అనుభవిస్తున్న భూములను సర్వే చేసి బౌండరీస్ గుర్తించాలని తెలిపారు. సమావేశంలో మండల సర్వేయర్ చిరంజీవి, రీసర్వే డిప్యూటీ తహసీల్దారు జ్ఞానశేఖర్, వీఆర్వోలు, విలేజ్ సర్వేయర్లు పాల్గొన్నారు.

పాలసముద్రం: మండలంలో జరుగునున్న జగనన్న శాశ్వత భూహక్కు చేయునున్న రీసర్వే బాధ్యతగా చేయాలని నగరి ఆర్డిఓ ఆఫీస్ డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వేర్ ప్రసాద్ రావు తెలిపారు. బుధవారం రెవెన్యూ కార్యాలయంలో గ్రామసచివాలయ సర్వేర్, వీఆర్వోలకు తహశీల్దార్ బాబు సమీక్షంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. పీవీ.ప్రసాద్ రావు మాట్లాడుతూ మండలంలో సింహరాజపురం 216 ఎకరాలు, రామకష్ణాపురం 11 ఎకరాలు, రెండు రెవెన్యూ గ్రామాల్లో నేటి నుంచి రీసర్వే జరుగుతుందని తెలిపారు, అందువలన రైతులు తప్పకుండా రెండు పాస్‌ఫోటో సైజ్ ఫోటో, ఆధార్ కార్డు, పట్టాదారి పాస్‌పుస్తకం జిరాక్స్, బ్యాంక్‌ఖాతా నెంబర్, ఫోన్ నెంబర్ తప్పక అందించాలని తెలిపారు. అలాగే మరణించిన రైతులు ఉంటే వారి వారసులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. లేకుంటే భూసర్వే పూర్తిఅయితే భూములు మార్చుటకు వీలు కాదని హెచ్చరించారు. కార్యక్రమంలో మండల సర్వేర్ కిరణ్ కుమార్, వీఆర్వోలు, గ్రామ సచివాలయ సర్వేలు పాల్గొన్నారు.



రీసర్వేపై అవగాహన కల్పిస్తున్న డిప్యూటీ ఇన్స్పెక్టర్

ఏఎంసీ నూతన కమిటీ అభినందనలు : ఎమ్మెల్యే

ప్రజాశక్తి- బంగారుపాళ్యం: వ్యవసాయ మార్కెట్‌కమిటీ నూతనంగా ఎన్నికైన ఛైర్మన్ సోమశేఖర్ వైస్‌ఛైర్మన్ సర్దార్‌ను ఎమ్మెల్యే ఎమ్మెస్ బాబు గజమాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీకోసం పనిచేసిన వారిని గుర్తించడంలో వైసిపి ముందుంటుందన్నారు. అనంతరం నూతనంగా ఎంపికైన బంగారుపాల్యం వ్యవసాయమార్కెట్ కమిటీ సభ్యులకు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో కో ఆప్షన్ నెంబర్ ఫిరోజ్ అహ్మద్, నాయకులు కిషోర్ కుమార్ రెడ్డి, చాన్‌బాష, ముబారక్, హిద్దా శీను గఫార్ తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి ట్యాంకులను శుభ్రం చేయండి

జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మి

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్:

తుపాన్ ప్రభావంతో గ్రామాలలో పరిశుభ్రత చర్యలతో పాటు ప్రజలకు అందించే రక్షిత మంచినీటి ట్యాంకులను శుభ్రం చేసుకోవాలని జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మి అన్నారు. బుధవారం చిత్తూరు మండలంలోని గువ్వకల్లు గ్రామంలో పరిశుభ్రత పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలో పరిశుభ్రత చర్యలు, బ్లీచింగ్, నీటినిల్వల్ని లేకుండా చేయడం వంటి పనులను పరిశీలించారు. అనంతరం గ్రామంలో ఉన్న నీటి సరఫరా ట్యాంకు శుభ్రం చేసే పనులను స్వయంగా రక్షిత నీటిట్యాంకును ఎక్కి పరిశీలించారు. క్లోరినేషన్ కార్యక్రమం సక్రమంగా జరగాలని ప్రతి 15రోజులకు ఒకసారి నిరంతరాయంగా చేయాలని ప్రజల ఆరోగ్యంకు ప్రభుత్వం ఇస్తోందని ప్రభుత్వం ఆదేశించిన విధంగా వర్షాల తర్వాత తగినచర్యలు తీసుకోవాలని తద్వారా ప్రజల ఆరోగ్యంపట్ల శుద్ధితో పనిచేయాలని డిపిఒ అన్నారు. కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఓవర్ హెడ్ ట్యాంకును పరిశీలిస్తున్న డిపిఓ లక్ష్మి

క్యాన్సర్ రహిత గ్రామాల ఏర్పాటే లక్ష్యం

ప్రజాశక్తి-కార్వేటినగరం: క్యాన్సర్ రహిత గ్రామాల ఏర్పాటే లక్ష్యంగా రాస్-టాటా స్వచ్ఛంద సంస్థ పని చేస్తుందని రాస్ డైరెక్టర్ నాగరాజు అన్నారు. బుధవారం మండల పరిధిలోని కత్తెరపల్లి గ్రామంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కళత్తూరు నారాయణస్వామి ఆదేశాల మేరకు రాస్-టాటా ట్రస్టు ఆధ్వర్యంలో ఉచిత రెడ్ బస్ కార్యక్రమాన్ని ఉప సర్పంచ్ కుప్పయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా రాస్ డైరెక్టర్ నాగరాజు మాట్లాడుతూ దైనందిక జీవితంలో ఎదురయ్యే ఆరోగ్య సమస్యలకు ముఖ్యంగా క్యాన్సర్ వంటి వాటిపై అవగాహన ఎంతో అవసరమన్నారు. ప్రతిఒక్కరూ ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలని, పోషక విలువలతో కూడిన ఆహార పదార్థాలను తీసుకోవాలన్నారు. అనంతరం బీపీ, షుగర్, హైపటైటీ బీ, గొంతు, రొమ్ము, గర్భసంచి, క్యాన్సర్ పై అవగాహన కల్పించారు. ఉచిత వైద్యశిభిరంలో సుమారు 133 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందించారు. కార్యక్రమంలో రాస్ అధికారులు రవి, లక్ష్మీపతి, అన్బళగన్, భారతి, ప్రేమకుమారి, వైసీపీ నాయకులు లోకనాధనాయుడు, పద్మనాభరెడ్డి, పంచాయతీ కార్యదర్శి, లక్ష్మి, పాల్గొన్నారు.

కలిసికట్టుగా పనిచేయాలి..: జింకా వెంకటాచలపతి

ప్రజాశక్తి- సోమల: రాష్ట్ర అభివృద్ధి పేదప్రజల అభ్యున్నతే లక్ష్యంగా పనిచేస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి తిరిగి అధికారంలోకి రావడానికి కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని కలసికట్టుగా పోరాడాలని వైఎస్‌ఆర్సిపి పుంగనూరు నియోజకవర్గ పరిశీలకులు జింకా వెంకటాచలపతి అన్నారు. బుధవారం సదుం, సోమల మండలాలలో వైఎస్‌ఆర్సిపి మండలస్థాయి నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, మైనార్టీలతో సమీక్ష నిర్వహించారు. గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేసి వైయస్సార్సీపీకి మళ్లీ అధికారాన్ని చేపట్టేలా పనిచేయాలని రాష్ట్ర వైసీపీ కార్యదర్శి పెద్దిరెడ్డి కోరారు.

సోమల సమావేశంలో మాట్లాడుతున్న జింకా

వెదురుకుప్పంలో టీడీపీ కార్యాలయం ప్రారంభం

ప్రజాశక్తి- వెదురుకుప్పం

వెదురుకుప్పం మహాభారతం మిట్ట సమీపంలో బుధవారం మండల టీడీపీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ పార్టీ ఇన్‌ఛార్జి భీమనేని చిట్టిబాబు మాట్లాడుతూ పార్టీ అభివృద్ధికి అందరూ కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు లోకనాథ్‌రెడ్డి, నియోజకవర్గ వాణిజ్య విభాగ అధ్యక్షులు చాణిక్యప్రతాప్, క్లస్టర్ ఇన్‌ఛార్జి చెంగల్రాయరెడ్డి, నియోజకవర్గ మీడియా కోఆర్డినేటర్ కిషన్‌చంద్, రాష్ట్ర ముస్లిం మైనారిటీ మీడియా కోఆర్డినేటర్ పర్వేజ్, చిత్తూరు పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు కె.అరుణ, వెదురుకుప్పం మండల మహిళా అధ్యక్షురాలు చిట్టెమ్మ , రుద్రయ్యానాయుడు, అనురాధ, రాధమ్మ, శేఖర్‌రాజు, శాంబశివన్, నాగరాజు, చెంగల్రాయ యాదవ్, రాజేందర్‌రెడ్డి, జయశంకర్ నాయుడు, జ్యోతీశ్వర్‌రెడ్డి, శ్రీధర్ యాదవ్ పాల్గొన్నారు.

జగనన్న గోరుముద్ద నాణ్యతగా చేయాలి

ప్రజాశక్తి - పాలసముద్రం

మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు వేస్తున్న జగనన్న గోరుముద్ద పతకం మెనూప్రకారం నాణ్యతగా వేయాలని ఎంపీడీఓ విద్యావతి, ఎంఈఓ రాజేంద్రప్రసాద్ తెలిపారు. బుధవారం పాలసముద్రం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జగనన్న గోరుముద్ద పతకంలో విద్యార్థులకు వేస్తున్న మధ్యాహ్నం భోజన పథకాన్ని వారు పరిశీలించారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా విద్యార్థులకు చేస్తున్న మధ్యాహ్న భోజనం పథకంలో నాణ్యత పాటించాలని ఆదేశించారు. కూరగాయలు కూడా తాజా కూరగాయలు వాడాలని, మధ్యాహ్న భోజనం నాణ్యతలో లోపం వస్తే చర్యలు తప్పదని హెచ్చరించారు. అనంతరం విద్యార్థులకు చేసిన మధ్యాహ్న భోజనాన్ని రుచి చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం పూర్వాని, భోజన నిర్వాహకులు పాల్గొన్నారు.

భోజనాన్ని రుచి చూస్తున్న ఎంపీడీవో విద్యావతి

ఆవుల మందపై చిరుత దాడి

భయాందోళనలలో అటవీ సమీప గ్రామస్తులు

ప్రజాశక్తి- సోమల

మండలంలోని అన్నెమ్మగారిపల్లి పంచాయతీ వడ్డీరామాపురం గ్రామసమీపంలోని అటవీ ప్రాంతంలో ఆవుల మందపై చిరుత పులి దాడి చేసి ఒక దూడను చంపి తిన్నట్లు గ్రామస్తులు తెలిపారు. అన్నెమ్మగారిపల్లికి చెందిన చిన్నబ్బా ఆవుల మందను మేపుతూ గ్రామానికి ఎనిమిది కిలోమీటర్ల దూరంలో అటవీ ప్రాంతంలో రాత్రి వేళల్లో కూడా అక్కడే ఉంటూ జీవనం సాగించేవాడు. బుధవారం మధ్యాహ్నం వంట చేసుకునేందుకు పూరిగుడిసె వద్దకు రాగా ఆవుల మందలోని ఆవులు గట్టిగా అరుస్తూ భయంతో పరుగులు తీశాయి. వెంటనే చిన్నబ్బ మంద దగ్గరకు వెళ్లి చూడగా చిరుత పులి దూడను చంపి తింటూ ఉండడం గమనించి పొదల చాటున దాక్కున్నాడు. దూడను తిన్న తర్వాత అటవీ ప్రాంతంలోకి పులి వెళ్లగా చిన్నబ్బ గ్రామంలోకి వచ్చి విషయాన్ని చెప్పాడు. పులి దాడిలో చనిపోయిన దూడ రూ.25 వేల విలువ చేస్తుందని చిన్నబ్బ ఆవేదన వ్యక్తం చేశారు. అటవీ ప్రాంతంలో పులి సంచరిస్తోందన్న సమాచారం తెలియడంతో గ్రామస్తులు భయాందోళనకు గురవుతున్నారు.

విధినిర్వహణలో మృతి చెందిన

పోలీసు కుటుంబాలను ఆదుకుంటాం

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్:

విధినిర్వహణలో మృతిచెందిన పోలీసు కుటుంబాలను పోలీసు సంక్షేమ నిధి ద్వారా అదుకుంటామని జిల్లా ఎస్పీ రిశాంత్‌రెడ్డి తెలిపారు. బుధవారం స్థానిక పోలీసు అతిథిగహంలో రోడ్డు ప్రమాదంలో మతి చెందిన శ్రీరామ మోహన్ కుటుంబ సభ్యులకు రూ.21,45,000లు ఇన్సూరెన్స్ డబ్బులను అందజేశారు. జిల్లా పోలీస్ ఆఫీస్ ఏఏఓ దస్తగిరి, పోలీస్ ఆఫీస్ క్లర్క్ పార్థసారధి, పాల్గొన్నారు.

చెక్కును అందిస్తున్న జిల్లా ఎస్పీ

ఆశ కార్యకర్తను వెంటనే విధుల్లోకి తీసుకోవాలి

ప్రజాశక్తి-పలమనేరు: మున్సిపల్ పరిధిలోని 14వ వార్డులో పనిచేస్తున్న ఆశా కార్యకర్త మార్గరేట్ నలోమిని తొలగించడం దారుణమని.. వెంటనే ఆశ కార్యకర్తను విధుల్లోకి తీసుకోవాలని సీఐటీయూ మండల అధ్యక్ష, కార్యదర్శులు గిరిధర్‌గుప్తా, సుబ్రహ్మణ్యం డిమాండు చేశారు. బుధవారం పట్టణంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి చేరుకుని వైద్యాధికారి విజయ్‌కాంత్‌కు వినతిపత్రం అందించారు. ఆమె స్థానంలో మరొకరిని ఎంపిక చేసే ప్రక్రియను తక్షణమే నిలుపుదల చేయాలని.. మార్గరేట్ సలోమినిని విధుల్లోకి తీసుకోవాలని, లేకుంటే సీఐటీయూ ఆధ్వర్యంలో పోరాటం చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఓబులరాజు, కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఈశ్వర్, ఐద్వా పట్టణ కార్యదర్శి జయంతి, నాయకులు సావిత్రి, రాజా, సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

గ్రామాల్లో ఫీవర్ సర్వే చేపట్టాలి

జిల్లా మలేరియా అధికారి శ్రీనివాసులు

ప్రజాశక్తి- బంగారుపాళ్యం: గ్రామాల్లో ఫీవర్‌సర్వే చేపట్టాలని జిల్లా మలేరియా అధికారి శ్రీనివాసులు అన్నారు బుధవారం మండలంలోని నలగాంపల్లె జిల్లేడుపల్లె గ్రామంలో ఫ్యామిలీ ఫిజిషియన్ కార్యక్రమం తుంబకుప్పం ప్రాథమిక వైద్యులు లోహిత్ చెంగల్‌రాయల ఆధ్వర్యంలో జరిగింది. ఆయన మాట్లాడుతూ గ్రామంలో ప్రజలకు సీజనల్ వ్యాధులు, డెంగ్యూ, మలేరియా, చికెన్‌గున్యాపై అవగాహనా కార్యక్రమం నిర్వహించాలన్నారు. వర్షాభావం వలన అధికంగా గ్రామాల్లో జ్వరపీడతలు అధికమవుతారని వారికి తగిన మందులు అందించి ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. కార్యక్రమంలో జిల్లా అసిస్టెంట్ మలేరియా అధికారి రామచంద్రారెడ్డి, జిల్లా మలేరియా సబ్‌యూనిట్ అధికారి పేరూసాలేజ, ఎంపిహెచ్ ఈఓ బహస్పతి, మండల ఆరోగ్య పర్యవేక్షకులు హరికష్ణ, సిహెచ్‌ఓ షమీమ్, హెల్త్‌అసిస్టెంట్ శరత్, ఎంపిహెచ్ పి.విజయలక్ష్మి, ఆరోగ్య కార్యకర్తలు ప్రభావతి, రేవతి, ఫ్యామిలీ ఫిజిషియన్, సిబ్బంది, సెల్వం సుబ్రహ్యాం, శరత్, ఆశ కార్య కర్తలు తదితరులు పాల్గొన్నారు.

మెడికల్ ఎంప్లాయిస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు

లక్ష్మీనారాయణకు ఘన సన్మానం

లక్ష్మీనారాయణను సన్మానిస్తున్న డాక్టర్ సురేఖ, సిబ్బంది

ప్రజాశక్తి- యాదమరి: యాదమరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కమ్యూనిటీ హెల్త్‌ఆఫీసర్‌గా విధులు నిర్వహిస్తూ ఏపీ పబ్లిక్ హెల్త్‌అండ్ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎన్నికైన ఏ.లక్ష్మీనారాయణను సిబ్బంది ఘనంగా సన్మానించారు. బుధవారం ఉదయం యాదమరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ సురేఖ ఆధ్వర్యంలో ఈ సన్మాన కార్యక్రమం జరిగింది. డాక్టర్ సురేఖ మాట్లాడుతూ యాదమరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తూ యూనియన్‌కి జిల్లాస్థాయిలో లక్ష్మీనారాయణ చేసిన సేవలను గుర్తించి రాష్ట్రస్థాయి ఉపాధ్యక్షులుగా పదవిని ఇవ్వడం హర్షణీయమన్నారు. తమ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తూ రాష్ట్ర ఉపాధ్యక్షులు కావడం ఇక్కడ పనిచేస్తున్న అందరికీ సంతోషదాయకమని న్నారు. సన్మాన గ్రహీత సిహెచ్‌ఓ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ యూనియన్‌లో రాష్ట్ర ఉపాధ్యక్షులుగా తనకు పదవి రావడం అంటే తన తోటి ఉద్యోగుల సహాయ సహకారమే అన్నారు. ఈ పదవి తీసుకోవడం వలన తనకు మరింత బాధ్యత పెరిగిందని వైద్యఆరోగ్యశాఖలోని ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడంలో ముందు ఉంటానని తెలిపారు. యూనియన్ కార్యదర్శి సురేందర్ రెడ్డి, సూపర్వైజర్లు లక్ష్మీపతి, నిర్మలమ్మ, తదితరులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

ప్రజాశక్తి- బంగారుపాళ్యం

ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా ఢీకొన్న ప్రమాదంలో ఓ యువకుడు మృతిచెందిన సంఘటన మండలంలోని అరగొండ రోడ్డు కొత్తపల్లి గ్రామం వద్ద మంగళవారం రాత్రి జరిగింది. పోలీసుల కథనం మేరకు.. కరిడివారిపల్లి గ్రామానికి చెందిన సదాశివరెడ్డి కుమారుడు దినేష్(25) ద్విచక్ర వాహనంలో బంగారుపాలెం నుంచి స్వగ్రామానికి వెళ్తుండగా ఎదురుగా వస్తున్న మరో ద్విచక్రవాహనం ఢీకొంది. ప్రమాదంలో దినేష్ తీవ్రంగా గాయపడటంతో ఆసుపత్రికి తరలించేలోపు మృతిచెందాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

12 మంది పేకాటరాయుళ్ల అరెస్టు

ప్రజాశక్తి- సోమల: మండలంలోని గంగిరెడ్డిపల్లి గ్రామంలోని ఓ ఇంట్లో పేకాట ఆడుతున్నట్లు సమాచారం అందడంతో సోమల ఎస్ఐ లక్ష్మీకాంత్ సిబ్బందితో వెళ్లి దాడులు చేశారు. 12 మందిని అరెస్టు చేసి వారి నుంచి రూ.5,620 నగదును స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు.

ఆస్తిని కాజేసిన కొడుకుపై ఫిర్యాదు

ప్రజాశక్తి- పలమనేరు: తండ్రి సంపాదించిన ఇంటిని పెద్దకొడుకు కాచేసి ఇంటిలోనుంచి తల్లిని గెంటివేసి సంఘటన పట్టణంలో వెలుగు చూసింది. బాధితురాలు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ప్రభుత్వ ఉపాధ్యాయుడైన ద్వారకానాథ్ భార్య లక్ష్మి వీరికి ఇద్దరు కొడుకులు, ఒక కూతురు వున్నారు. దీంతో గత పది సంవత్సరాల క్రితం మూడుప్లాట్లు పలమనేరు పట్టణంలో కొనుగోలు చేసి అందులో మూడు ఇళ్లు కట్టుకున్నారు. మూడేళ్ల క్రితం ద్వారకనాథ్ చనిపోగా సాఫ్ట్వేర్ ఉద్యోగి పెద్ద కుమారుడికి పెళ్లి చేసింది. అయితే అతను ఏడాది క్రితం తల్లి అని కూడా చూడకుండా లక్ష్మిని బయటకు గెంటేశాడు. అంతేకాకుండా తమ్ముడు, చెల్లిని కూడా ఇంట్లోకి రానీకుండా మూడు ఇళ్లనును స్వాధీనం చేసుకున్నాడు. ఈనేపథ్యంలో లక్ష్మి చేసేదేమీ లేక పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసి బాడుగ ఇంటిలో ఉంటోంది. ఏడాది నుంచి పోలీస్‌స్టేషన్ చుట్టూ తిరుగుతున్నా ప్రయోజనం లేదని విలేకరుల ముందు కన్నీటిపర్యంతం అయ్యింది. తన పెద్ద కుమారుడు నిరంజన్ నుంచి తన ఇంటిని తనకు ఇప్పించి న్యాయం చేయాలని కోరింది.

నాటుసారా స్థావరాలపై దాడులు

ప్రజాశక్తి-పెద్దపంజాణి: మండలంలోని రాయలపేట పంచాయతీ గంకొండ గ్రామ సమీప అటవీ ప్రాంతంలో బుధవారం పెద్దపంజాణి ఎస్సై స్వర్ణ తేజ సిబ్బందితో నాటు సారా స్థావరాలపై దాడులు చేపట్టారు. ముందస్తు సమాచారం మేరకు దాడులు నిర్వహించారు. దాడుల్లో 250 లీటర్ల నాటు సారాను ధ్వంసం చేశారు. దాడుల్లో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

పంట నష్టం పరిశీలన

ప్రజాశక్తి-పలమనేరు: మండలంలోని కల్లాడు గ్రామంలో బుధవారం తుపాన్ కారణంగా దెబ్బతిన్న వరి, మొక్కజొన్న పంటలను జిల్లా వ్యవసాయాధికారి మురళీకష్ణ పరిశీలించారు. రైతులతో మాట్లాడారు. అనంతరం రైతు భరోసా కేంద్రంలో రికార్డులు పరిశీలించారు. ఏడీఏ అన్నపూర్ణాదేవి, ఏవో సంధ్య, రైతు భరోసా కేంద్రం సిబ్బంది ప్రేమలత పాల్గొన్నారు.

నియోజకవర్గ వైసీపీ యువత అధ్యక్షులుగా రవి

నియామక పత్రాన్ని అందిస్తున్న ఎమ్మెల్సీ భరత్

ప్రజాశక్తి- గుడిపల్లి: మండలానికి చెందిన వైసీపీ నాయకులు రవిని కుప్పం నియోజకవర్గం వైసీపీ యువత అధ్యక్షులుగా నియమించినట్లు ఆ పార్టీ కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకంగా పదవిని అప్పగించిన ఎమ్మెల్సీ భరత్, గుడిపల్లి మండల జడ్పీటీసీ కష్ణమూర్తిలకు, నియోజకవర్గ వైసీపీ నాయకులకు, గుడిపల్లి మండల వైసీపీ నాయకులకు కతజ్ఞతలు తెలిపారు.

బాధిత కుటుంబానికి బీమా సాయం

ప్రజాశక్తి- సోమల: సోమల మండలం మేజర్ పంచాయతీ కందూరుకు చెందిన రెడ్డిశేఖర్ గుండెపోటుతో ఈనెల 8వ తేదీన మరణించారు. ఈ క్రమంలో వైఎస్సార్ బీమా పథకంతో తక్షణ సహాయం కింద ప్రభుత్వం నుంచి రూ.10 వేలను సర్పంచ్ బాషా మసూద్ మృతుడి భార్యకు అందించారు. పంచాయతీ కార్యదర్శి జయశంకర్, మౌక్తిక పాల్గొన్నారు.

తోటి వేషంతో అలరించిన భక్తులు

ప్రజాశక్తి-కార్వేటినగరం: కార్వేటినగరం గంగజాతరను పురస్కరించుకొని బుధవారం మొక్కులున్న భక్తులు తోటి వేషంతో ఆకట్టుకున్నారు. తూర్పు వీధికి చెందిన విశ్రాంతి ఆర్టీసీ డ్రైవర్ సుబ్రహ్మణ్యంరాజు, వైసీపీ పట్టణ అధ్యక్షుడు శివప్రకాష్ మొదలియార్, ధనశేఖర్ మొదలియార్, కర్ణం చంద్రశేఖంలు కలసి తోటి వేషాలతో గ్రామ వీధుల్లో తిరుగుతూ జాతర చాటింపు వివరాలను తెలిపారు. అనంతరం శ్రీబంగారమ్మ ఆలయానికి చేరుకుని అమ్మవారికి కర్పూర హారతులు అందించారు. ఆలయ అధ్యక్షుడు కే.ప్రసాద్ వారికి తీర్థ ప్రసాదాలను అందించారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు రంగనాధమొదలియార్, కార్యదర్శి చంద్రశేఖర్ పిళ్లె తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలలో

మోడల్ స్కూల్ విద్యార్థిని ప్రతిభ

ప్రజాశక్తి- బైరెడ్డిపల్లి: కమ్మనపల్లి ఏపీ మోడల్ స్కూల్‌లో పదో తరగతి చదువుతున్న విద్యార్థిని జయలక్ష్మీ విజయవాడలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొని సంగీతం పోటీలలో మూడో బహుమతి సాధించింది. విద్యార్థినిని ప్రిన్సిపల్ అనిత, పాధ్యాయులు శరవాణి అభినందించారు.

ఎం.కొత్తూరులో అవగాహన ర్యాలీ

ప్రజాశక్తి- బైరెడ్డిపల్లి: ఎం.కొత్తూరు గ్రామంలో లింగ్ వివక్షతపై అవగాహన కల్పిస్తూ ఏపీఎం ఆధ్వర్యంబలో ర్యాలీ నిర్వహించారు. మహిళలపై వేధింపులు మానుకోవాని, అఘాయిత్యాలు జరుగకుండా చూడాలని, మహిళలను ప్రతిఒక్కరూ గౌరవించాలని కోరారు. కార్యక్రమంలో సీసీలు, వీవో సంఘ సభ్యులు పాల్గొన్నారు

24 మంది గ్రామ సచివాలయ కన్వీనర్లు ఎంపిక

ప్రజాశక్తి-రొంపిచెర్ల: రొంపిచెర్ల మండలంలోని 8 గ్రామ సచివాలయాల్లో 24 మంది కన్వీనర్లను ఏకగ్రీవంగా ఎంపిక చేసినట్లు జెడ్పీటీసీ రెడ్డీశ్వర్‌రెడ్డి తెలిపారు. బుధవారం ఎంపీడీవో కార్యాలయం లో కన్వీనర్ల ఎంపిక ప్రక్రియను మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పీఏ మునితుకారాం, ఎంపీపీ చిచ్చిలి పురుషోత్తంరెడ్డిల ఆధ్వర్యంలో నిర్వహించారు. గ్రామ స్థాయిలో వైసీపీని బలోపేతం చేయడానికి సీఎం జగన్మోహన్ రెడ్డి కన్వీనర్ల నియామకాన్ని చేపట్టాలని తెలిపారు. ఒక సచివాలయానికి ఇద్దరు పురుషులు, ఒక మహిళా కన్వీనర్లుగా ఉంటారని పేర్కొన్నారు. అలాగే 50 కుటుంబాలకు ఇద్దరు కమిటీ సభ్యులుగా ఉంటారని తెలిపారు. వీరు గ్రామ స్థాయిలో పార్టీని బలోపేతం చేయాలని సూచించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ లు విజయశేఖర్, నూలు రెడ్డెప్ప, సింగిల్ విండో అధ్యక్షుడు దేవులపల్లి హరినాథ రెడ్డి, సర్పంచులు నాగిరెడ్డి ప్రసాద్‌నాయుడు, రమణయ్య, అన్సర్ బాషా పాల్గొన్నారు.

అనారోగ్యంతో టీడీపీ సీనియర్ నేత మృతి

ప్రజాశక్తి- యాదమరి: మండలంలోని మాధవరం పంచాయతీ కొడిగుట్ట గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ నేత కుప్పన్(83) బుధవారం అనారోగ్యంతో మృతిచెందాడు. మతుడి కుటుంబ సభ్యులకు బీసీసెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వినాయకం గౌండర్, తెలుగు రైతు జిల్లా ఉపాధ్యక్షుడు కొల్లూరు పూర్ణచంద్రరావు, సీనియర్ నేతలు అవినేని మాధవనాయుడు, రవీంద్రరాజు, మండల అధ్యక్షుడు మొరార్జీ యాదవ్, ప్రధాన కార్యదర్శి వెంకటేష్ రబీ, పార్టీ నేతలు సంతాపం తెలిపారు.

ప్రజాసమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి-పులిచెర్ల: ప్రజాసమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎంపీపీ సురేంద్రనాధరెడ్డి తెలిపారు. మండలంలోని దిగువపోకలవారిపల్లి సచివాలయంలో బుధవారం సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ మండలంలో ఇటీవల నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రజల నుంచి పలు ఫిర్యాదులు వచ్చాయన్నారు. సమస్యల పరిష్కారంపై ఇప్పటికే నివేదికలను తెప్పించుకోవడం జరిగిందని.. పనులను త్వరలో చేపట్టనున్నట్లు తెలిపారు. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆదేశాల మేరకు త్వరగా పూర్తిచేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ

ప్రజాశక్తి- రొంపిచెర్ల: గ్రామపంచాయతీ కార్యాలయంలో బుధవారం సర్పంచ్ ఇబ్రహీంఖాన్ చేతుల మీదుగా లబ్ధిదారులకు ఆరోగ్యశ్రీ కార్డులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కషి చేస్తానని, ప్రజలు ఎటువంటి సమస్యలు ఉన్న తనను సంప్రదించాలని కోరారు. సమావేశంలో వార్డ్ మెంబెర్స్ సర్పంచ్, వాలంటీర్స్‌తో కలసి గహ సారథులు నియామకానికి గురించి చర్చించడం జరిగింది. ప్రతి క్లస్టర్‌కి ఇద్దరు గహసారథులు నియమించాలని సర్పంచ్ తెలిపారు. ఈవో నాగరాజు,వార్డ్ మెంబెర్స్ చిన్ననాగరాజు, లక్ష్మయ్య, వాలంటీర్స్, వీఆర్వోలు, సచివాలయ సిబ్బంది, పాల్గొన్నారు.

IN THE COURT OF THE PRL. JUNIOR CIVIL JUDGE OF CHITTOOR
O.S.No. 317 of 2019
State Bank of India,Chittoor Main Branch rep., by its Chief Manager ...Plaintiff
-versus-
Smt G.Sumathi ..Defendant
SUIT SUMMONS TO DEFENDANT
To
Smt G.Sumathi,
W/o G.Sankar Naidu
61,Kanipakapatnam Village,
Pantrampalli Post,
Thavanampalli Mandal,
Chittoor District.
Sir, Please take notice that the above the plaintiff bank has filed the above suit against you for recovery of the amount. The said suit is posted to **22.12.2022 f**or your appearance. If you have got any objections you may appear on **22.12.2022 at 10.30 A.M** either in person or through an Advocate and file your objections. If you fail to do so the matter will be decided ex-parte.
Sd/- M.SUBRAMANAYAM REDDY
Advocate of Plaintff
Chittoor,Dt.14.12.2022

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL SENIOR CIVIL JUDGE,CHITTOOR,AP
E.P. No. 2 of 2019
O.S.No. 45 of 2005
Between: M/s Catholic Syrian Bank Ltd., rep by its Branch Managar A.Manickyam S/o Arumugam,Hindu,aged about 55 years, having its Branch Office at 80/2,IDA,Scudder Road, Opp.C.M.C Hospital,Vellore,T.N
....Decree Holder
And: M/s Sri Venkateswara Timber Mart, rep by its Managing Partner, C.Krishnamurthy, having its place of business at D.No.163 Valliammal Road,Katpadi,Vellore Town and District,T.N and 4 others **..J.Drs**
NOTICE TO JUDGEMENT DEBTOR No.4
C.Doraswamy Naidu, S/o Lingama Naidu, aged about 72 years, Hindu,Business, residing at Sowcar Bungalow, Suleman Colony, Door No.2-26 A, Kongareddipalle, Chittoor Town and District
Please take notice that the above matter stands posted to **26-12-2022** for your apperace and to file your counter. You are therefore directed by the above said court to appear either in person or through your advocate on **26-12-2022 at 10-30 A.M** and file your counter. Failing which the matter will be decided expate.
BY ODER OF THE COURT
Sd/-C.SUDHAKAR GUPTA
Advocate for Decree Holder,Cell:9440240290